# పొయెటిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా విజయ్ ఆంటోనీ కొత్త మూవీ..

హీరో విజయ్ ఆంటోనీ నటించిన లేటెస్ట్ మూవీ “తుఫాన్”. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి. లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో “తుఫాన్” సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. “తుఫాన్” సినిమాను ఆగస్టు 2న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్ ఆంటోనీతోపాటు పలువురు అతిథులు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. “తుఫాన్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన సత్యరాజ్ గారికి, కరుణాకరన్ గారికి థ్యాంక్స్. సత్యరాజ్ గారు ఈ సినిమాలో ఓ మంచి రోల్ చేశారు. ఆయన మా మూవీలో భాగమవకుంటే ఇది అసంపూర్తి అయ్యేది. డైరెక్టర్ విజయ్ మిల్టన్ గారు మంచి స్క్రిప్ట్ ఈ మూవీకి రాశారు. నా రైట్ హ్యాండ్ లాంటి పర్సన్ డైలాగ్ రైటర్ భాష్యశ్రీ” అని హీరో విజయ్ ఆంటోనీ చెప్పారు. “ఇప్పుడున్న పరిస్థితుల్లో ఓ భారీ సినిమా చేయడం ఎంత కష్టమో మనందరికీ తెలుసు. అయినా కంటెంట్ మీద నమ్మకంతో మా ప్రొడ్యూసర్స్ కమల్, ప్రదీప్, ధనుంజయన్ గారు తుఫాన్ సినిమా చేశారు. ఈ మూవీని బాగా ప్రమోట్ చేస్తున్నారు. తెలుగుతో పాటు తమిళంలో రిలీజ్ చేస్తున్నారు. వాళ్లు ఎంత కష్టపడుతున్నారో చూస్తున్నాను. ఈ



మూవీలోని క్వాలిటీ, కంటెంట్ మనకు తప్పకుండా సక్సెస్

ఇస్తాయి” అని విజయ్ ఆంటోని అన్నారు. “మ్యూజిక్ డైరెక్టర్ అచ్చు రాజమణి గారు తన బీజీఎంతో మా మూవీని మరింత ఎఫెక్టివ్‌గా మార్చారు. ఇంటర్వెల్ సీన్, క్లైమాక్స్‌లో మీ మ్యూజిక్ విని సర్‌ప్రైజ్ అయ్యాను. మనం ఫ్యూచర్‌లోనూ కలిసి మూవీస్ చేయాలి. త్వరలో ఈ సినిమా స్నీక్ పీక్ రిలీజ్ చేస్తాం. అది మూవీపై ఇంకా ఆసక్తిని పెంచుతుంది” అని విజయ్ ఆంటోని తెలిపారు.

“బాహుబలి తర్వాత తెలుగు సినిమాల రేంజ్ పెరిగింది. నాకు ప్రతి తెలుగు సినిమా ఇష్టమే. హైదరాబాద్‌తో, తెలుగు ఆడియెన్స్‌తో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. తుఫాన్ సినిమాతో మీకు మరింత దగ్గరవుతానని ఆశిస్తున్నా” అని బిచ్చగాడుతో దగ్గరైన విజయ్ ఆంటోనీ పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో మాటలు, పాటల రచయిత భాష్యశ్రీ మాట్లాడుతూ.. “తుఫాన్ ఆగస్టు 2న థియేటర్స్‌లోకి వస్తోంది. మంచి స్క్రీన్ ప్లే ఉన్న చిత్రమిది. మీరంతా చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నాం. మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ అవుతుంది. అలాగే డబ్బింగ్ విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. తుఫాన్ సినిమాకు పనిచేసే అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనీ, డైరెక్టర్ విజయ్ మిల్టన్ గారికి థ్యాంక్స్” అని అన్నారు. “తుఫాన్ సినిమాకు అచ్చు రాజమణి గారు చేసిన మ్యూజిక్ విని హ్యాపీగా ఫీలయ్యాను. ఈ సినిమాలో పాడే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి థ్యాంక్స్. ఈ సినిమాను ఆగస్టు 2న థియేటర్స్‌లో చూడండి.



## సూపర్‌స్టార్‌తో పెళ్లికి మా నాన్న అభ్యంతరం చెప్పారు..!



తెలుగు ,తమిళం,కన్నడ ,మళయాళ భాషల్లో 150 పైగా సినిమాల్లో నటించి దాదాపు 50 సినిమాలకు దర్శకత్వం వహించి గిన్నీస్ రికార్డుల్లోకి ఎక్కిన ఘనత సొంతం చేసుకున్న సీనియర్ నటి స్వర్గీయ విజయనిర్మల. ఆమె మీనా అనే తెలుగు సినిమాతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కృష్ణా ముకుందా మురారి అనే పాటలో చిన్ని కృష్ణుడిలాగా అలరించింది. అమ్మ కడుపు చల్లగా.. అత్త కడుపు చల్లగా.. అంటూ బాపు తీసిన సాక్షి చిత్రంలో అందరిని మెప్పించింది. ఆ తరువాత వస్తాడు నారాజు ఈ రోజు రానే వస్తాడు నెల రాజు ఈ రోజు అంటూ సీతారామరాజు సినిమాలో ఆమె చేసిన పర్ ఫార్మెన్స్ చిరస్మరణీయం. ఈ విధంగా ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న విజయనిర్మల గారు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కృష్ణ గారితో పెళ్ళికి సంబంధించిన విషయాలను ఈ విధంగా పంచుకున్నారు. తిరుపతిలో అమ్మ కోసం షూటంగ్ జరుగుతున్న సమయంలో నాకు ,కృష్ణ గారికి వివాహం జరిగింది. రమాప్రభ వంటి దగ్గరి బంధువులకు తప్ప సినిమా పరిశ్రమలో ఎవరికి ముందుగా పెళ్ళి గురించి చెప్ప లేదు. కానీ మా నాన్న కృష్ణగారి తో పెళ్ళి కి అభ్యం తరం చెప్పారు. కానీ కృష్ణ గారితో నాకు ఉన్న చెప్పలేను.

# లిఫ్ట్ రివ్యూ - సాఫ్ట్‌వేర్ ఆఫీస్‌లో దయ్యాలుంటే? హనుమాన్ హీరోయిన్ హారర్ మూవీ ఎలా ఉందంటే?

కెవిన్, అమృతా అయ్యర్ జంటగా నటించిన హారర్ మూవీ లిఫ్ట్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ హారర్ మూవీకి వినీత్ వర ప్రసాద్ దర్శకత్వం వహించాడు. లిఫ్ట్ మూవీ రివ్యూ కెవిన్ హీరోగా నటించిన తమిళ హారర్ మూవీ లిఫ్ట్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీలో హనుమాన్ ఫేమ్ అమృతా అయ్యర్ హీరోయిన్‌గా నటించింది. వినీత్ వర ప్రసాద్ దర్శకత్వం వహించిన ఈ హారర్ మూవీ ఎలా ఉందంటే..ఆఫీస్‌లో బందీ అయితే...గురు ప్రసాద్ (కెవిన్) చెన్నైలోని ఓ ఐటీ కంపెనీకి టీమ్ లీడర్‌గా ట్రాన్స్‌ఫర్ మీద వస్తాడు. అదే కంపెనీలో హెచ్ఆర్‌గా హరిణి (అమృతా అయ్యర్) పనిచేస్తుంటుంది. గతంలో గురు, హరిణి మధ్య ఓ చిన్న గొడవ అవుతుంది. ఒకరిపై మరొకరు కోపంతో రగిలిపోతూ రివేంజ్ తీర్చుకోవడానికి ఎదురుచూస్తుంటారు. ఓ రోజు మేనేజర్ అప్పగించిన ఓ ఇంపార్టెంట్ ప్రాజెక్ట్ వర్క్ చేస్తూ నైట్ వరకు ఆఫీస్‌లోనే ఉండిపోతాడు గురు. కొన్ని అదృశ్య శక్తుల కారణంగా ఆఫీస్ బిల్డింగ్‌లో అతడు బందీగా మారిపోతాడు. గురుతో పాటు హరిణి కూడా ఆఫీస్‌లోనే చిక్కుకుపోతుంది. బిల్డింగ్ నుంచి బయటపడేందుకు వారు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమవుతాయి. లిఫ్ట్‌లో ఎక్కగానే



ఇద్దరికి విచిత్ర అనుభవాలు ఎదురవుతాయి. హరిణిని చంపడానికి గురు ప్రయత్నిస్తాడు? గురు, హరిణి ఆఫీస్‌లో బందీగా మారడానికి కారణం ఏమిటి? వారిని వెంటాడిన అదృశ్య శక్తులేవి? అదే ఆఫీస్‌లో గురు, హరిణి కంటే ముందు పనిచేసిన తార, సుందర్ ఎలా చనిపోయారు? వారికి జరిగిన అన్యాయం గురించి గురు తెలుసుకున్న నిజాలేమిటి? ఆఫీస్ బిల్డింగ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో గురు చనిపోయాడా? లేదా? అన్నద) ఈ మూవీ కథ. రొటీన్ హారర్ సినిమాలకు భిన్నంగా...సాధారణంగా హారర్ సినిమాలు చాలా వరకు పాతకాలం నాటి బిల్డింగ్‌ల బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంటాయి. ఊరికి దూరంగా ఉన్న ఆ బిల్డింగ్‌లలోకి హీరోహీరోయిన్లు అడుగుపెట్టడం, వారిని దయ్యాలు భయపెట్టడం ఎన్నో కష్టాల పడి ఆ మిస్టరీని నాయకానాయికలు ఛేదించినట్లుగా హారర్ సినిమాల్లో చూపిస్తుంటారు. లిఫ్ట్ మూవీ మాత్రం వాటికి పూర్తి భిన్నంగా సాగుతుంది. సాఫ్ట్‌వేర్ ఆఫీస్‌లో దయ్యాలు...సాఫ్ట్‌వేర్ కంపెనీలో దయ్యాలు ఉండటం అనే కొత్త కాన్సెప్ట్‌తో దర్శకుడు వినీత్ వరప్రసాద్ లిఫ్ట్ మూవీని తెరకెక్కించాడు. ఈ సినిమా కథ చాలా వరకు హీరో, హీరోయిన్ ఇద్దరి పాత్రల నేపథ్యంలోనే సాగుతుంది. బిల్డింగ్‌లో ఉన్న ఆత్మల కారణంగా హీరోహీరోయిన్లకు ఆఫీస్ బిల్డింగ్‌లో ఎదురయ్యే భయానక అనుభవాలను దర్శకుడు థ్రిల్లింగ్‌గా రాసుకున్నాడు. ముఖ్యంగా లిఫ్ట్ సీన్స్ భయపెడతాయి. మెట్ల ద్వారా బిల్డింగ్ నుంచి బయటపడేందుకు ట్రై చేస్తూ ప్రతిసారి ఒకే ఫ్లోర్‌కు రావడం, తాము అగ్ని ప్రమాదంలో చిక్కుకుంటామని న్యూస్‌లో ఇద్దరికి ముందే తెలిసే సీన్స్ ఉత్కంఠను పంచుతాయి. దయ్యాన్ని చూపించకుండా రెగ్యులర్ హారర్ సినిమాల్లో కనిపించే జిమ్మిక్కులు, మ్యాజికలను ఫాలో కాకుండా కొత్తగా దయ్యాల సీన్స్ రాసుకోవడం బాగుంది.

## ‘యానిమల్’ వివాదంపై తొలిసారి స్పందించిన రణ్‌బీర్ కపూర్



బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో వచ్చిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘యానిమల్’ గతేడాది డిసెంబర్ 01న ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ చిత్రం విడుదలైన రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడమే కాకుండా రూ.900 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అయితే ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా బాలీవుడ్ దిగ్గజ లిరిక్ రైటర్ జావేద్ అక్తర్ ఇలాంటి చిత్రాలు ప్రేక్షకులకు ఏం సందేశాలు ఇస్తున్నాయని చేసిన వ్యాఖ్యలు అప్పట్లో సంచలనం రేపాయి. ఇక దీనికి కౌంటర్‌గా ‘యానిమల్’ దర్శకుడు సందీప్ వంగా కూడా ఘాటుగా రిప్లయ్ ఇచ్చాడు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది. అయితే ఈ యానిమల్ సినిమాపై వచ్చిన వివాదలపై తాజాగా స్పందించాడు నటుడు రణ్‌బీర్ కపూర్.
నేను మొదట ఈ కథ విన్నప్పుడు చాలా భయపడ్డాను. అయితే తాను గుడ్ బాయ్ అనే ఇమేజ్ నుంచి దూరంగా వెళ్లాలి అనుకున్నాను. ఈ క్రమంలోనే యానిమల్ చేశాను. ఈ సినిమా విడుదల అయ్యాక చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మూవీ చూసిన కొందరు బాగుందని అని చెప్పగా నా కుటుంబ సభ్యులు మరికొంతమంది ఇలాంటి సినిమా ఎలా చేశావని తిట్టారు. ప్రేక్షకుల కోసమే ఈ సినిమా చేసిన.. అది తప్పు దారిలో ప్రేక్షకుల దగ్గరికి వెళ్లింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఈ సినిమాపై నెగిటివ్ ప్రచారం చేయడం. ఇదోక స్త్రీ ద్వేషపూరిత చిత్రమని చెప్పడం మాకు నెగిటివ్ అయ్యింది. సందీప్ వంగా తీసిన కబీర్ సింగ్(అర్జున్ రెడ్డి) కూడా ఇంతకుముందు ఇలాంటి వివాదాలనే ఎదుర్కోంది. అందుకే అవి పట్టించుకోలేదు. యానిమల్ సినిమా నచ్చని వారిలో ఇండస్ట్రీ వాళ్లు ఉన్నారు. వాళ్లకి ఒక్కటే చెప్పాను. క్షమించండి మరోసారి

# పారిస్‌లో సందడి చేసిన చిరంజీవి..


## ఒలింపిక్ టార్చ్‌తో ఫొటోకు ఫోజులు

క్రీడా అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న పారిస్ ఒలింపిక్స్ క్రీడలు ఆరంభమయ్యాయి. గతానికి భిన్నంగా, చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో సీన్ నది ఒడ్డును తమ దేశ ఘనమైన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతూ ఫ్రాన్స్ ప్రారంభ వేడుకలను అదిరిపోయే రీతిలో రూపకల్పన చేసింది. ఈ ఆరంభ వేడుకల్లో పలువురు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. ఇక టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సైతం తన కుటుంబంతో కలిసి ఈ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. భార్య సురేఖతో కలిసి ఒలింపిక్ టార్చ్ ప్రతిరూపాన్ని పట్టుకుని ఫొటోలకు ఫోజులిచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోని చిరు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. పారిస్ వేదికగా జరుగుతోన్న ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీల్లో పాల్గొంటున్న భారత క్రీడాకారులందరికీ ప్రత్యేకంగా ఆల్ ది బెస్ట్ చెప్పారు. ప్రస్తుతం చిరు ట్వీట్ వైరల్ అవుతోంది. కాగా, చిరంజీవి ఫ్యామిలీతో కలిసి



ఇటీవలే ఫారిన్ ట్రిప్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. భార్య సురేఖ, కుమారుడు రామ్ చరణ్, ఉపాసన, క్లింకారతో కలిసి లండన్‌కు వెళ్లారు. అక్కడ ఫ్యామిలీతో తన విలువైన సమయాన్ని స్పెండ్ చేస్తున్నారు. ఈ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలను కూడా చిరంజీవి ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. చిరంజీవి ప్రస్తుతం ‘విశ్వంభర’లో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇక రామ్‌చరణ్ ప్రస్తుతం ‘గేమ్‌ఛేంజర్’లో నటిస్తున్నారు. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని దిల్‌రాజ్ నిర్మిస్తున్నారు. క్రిస్మస్‌కు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. అట్టహాసంగా ఒలింపిక్స్ ప్రారంభంపారిస్ ఒలింపిక్స్ ఆరంభ వేడుకలు అంబరాన్నంటాయి. గతానికి భిన్నంగా, చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో సీన్ నది ఒడ్డును తమ దేశ ఘనమైన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతూ ఫ్రాన్స్ ప్రారంభ వేడుకలను అదిరిపోయే రీతిలో రూపకల్పన చేసింది. భారత కాలమానం ప్రకారం రాత్రి 11 గంటలకు మొదలైన ఆరంభ వేడుకలు ఫ్రాన్స్ రాజధాని నగరంమొదలయ్యాయి.

# నాకు త్రివిక్రమ్‌తో గొడవలు లేవు : మన్మథుడు దర్శకుడు



టాలీవుడ్ టాప్ దర్శకుడు త్రివిక్రమ్‌కు సీనియర్ దర్శకుడు కె.విజయ్‌భాస్కర్ మధ్య గొడవలు అయినట్లు ఈ మధ్య సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై కె.విజయ్‌భాస్కర్ స్పందించాడు. నాకు త్రివిక్రమ్‌కు ఎటువంటి గొడవలు లేవు అవి ఫేక్ వార్తలు నమ్మకండి. త్రివిక్రమ్ ఈ మధ్యనే మా సినిమా షూటింగ్ సెట్‌కు కూడా వచ్చాడు. షూటింగ్‌లో మా అందరితో సరదాగా గడిపాడు అని తెలిపాడు . కె.విజయ్‌భాస్కర్ దర్శకుడిగా, త్రివిక్రమ్ రచయితగా.. ఈ ఇరువురి కాంబినేషన్‌లో నువ్వేకావాలి, మన్మథుడు, నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందాయి. అయితే త్రివిక్రమ్ దర్శకుడిగా మారిన తరువాత విజయ్‌భాస్కర్ దర్శకుల రేసులో వెనుకబడ్డాడు. తాజాగా ఆయన తన తనయుడు హీరోగా ఉషాపరిణయం అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా మాట్లాడుతూ తనకు త్రివిక్రమ్‌తో ఎటువంటి గొడవలు లేవని స్పష్టం చేశాడు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉషా పరిణయం కథను ప్రేమకు నేను ఇచ్చే నిర్వచనంలా రూపొందించాను. ప్రేమ అనేది హింసాత్మకంగా వుండకూడదు. హింస్మాతకంగా వుంటే అది ప్రేమకాదు. అయితే నేటి రోజుల్లో ప్రేమ ఈ విధంగా మారిపోవడం ఎంతో భాదాకరం. అందుకే ఈ చిత్రం ద్వారా నిజమైన ప్రేమను చెప్పబోతున్నాను. ఈ విషయాన్ని ఓ మేసేజ్‌లా కాకుండా ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ కథతో పూర్తి వినోదాత్మకంగా నా స్టయిల్‌లో చెబుతున్నాను’ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ నా దర్శకత్వంలో తెరకెక్కిన మన్మథుడు కథ చిరంజీవికి మ్యాచ్ అవ్వదు. జై చిరంజీవ వెంకటేష్‌కు సరిపోదు. నువ్వు నాకు నచ్చావ్ సినిమాలో వెంకటేష్‌ను తప్ప ఎవరినీ ఊహించుకోలేం. అలాగే ఈ సినిమా కథ ఓ కుర్రాడి కోసం తయారుచేసిన కథ.
‘ఉషా పరిణయం’ కేవలం నా కొడుకు కోసమే తయారుచేసిన కథ కాదు. ఈ కథకు అతను సరిపోయాడు. సినిమా చేసిన తరువాత ఇది కమల్ కోసమే చేసిన కథలా అనిపించింది’ అన్నారు. శ్రీకమల్, తాన్వీ ఆకాంక్ష జంట విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఆగస్టు 2న ప్రేక్షకుల ముందుకు రానుంది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com